జిల్లావార్తలు

# నిమ్మ పరిశోధనా కేంద్రం చిట్టడవిగా మారుతూంది!

రైతులకు కల్పవల్లి కావలసిన పెట్లూరు నిమ్మ పరిశోధనా కేంద్రం రాజకీయ నాయకుల జోక్యంతో కాగితం పువ్వులా తయారైంది. గూడూరు డివిజన్‌లో నిమ్మ చెట్ల సాగులో ఎదురయ్యే సమస్యలకు సాంకేతిక పరిష్కారం చూపేందుకు మాజీ ముఖ్యమంత్రి ఎన్. జనార్దన రెడ్డి 91 సంవత్సరంలో వెంకటగిరికి సమీపంలోని పెట్లూరులో నిమ్మ పరిశోధనా కేంద్రం మంజూరు చేయించారు. 98 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన ఈ పరిశోధనా స్థానానికి సంవత్సరం పాటు రామ సుబ్బారెడ్డి అధిపతిగా వుండేవారు. ఆయన ప్యాథాలజిస్ట్ కావడంతో, తీసుకొన్న భూమిని అభివృద్ధి చేయడంలో అనుభవం లేక సమస్యలు ఎదుర్కొన్నారు. ఈ దశలో 92 లో హార్టి కల్చరిస్ట్ డాక్టర్ ఈశ్వర రెడ్డిని ఇక్కడకు బదలీ చేయడంతో భూమిని చదును చేయడం, పరిశోధనలకు అనువుగా ప్లాట్లను విభజించడం వేగంగా జరిగి పోయాయి. దాదాపు 86 జాతుల నిమ్మ రకాలను దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సేకరించి జన్యు సంపద నెలకొల్పారాయన. నిమ్మతో సరిపెట్టుకోకుండా 16 రకాల మామిడి మొక్కలు, ఆరు నెలలకే కాపుకొచ్చే మునగ విత్తనాల చెట్ల పెంపకం చేపట్టారు. వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలో ఎక్కడా లేని విధంగా డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో చెట్లన్నింటికి నీరు కడుతున్నా రిక్కడ.

పరిశోధనా కేంద్రం అభివృద్ధి చెందే దశలో డాక్టర్ ఈశ్వర రెడ్డిపై తమ పెత్తనం కొనసాగడం లేదని గ్రామంలోని ఒక వర్గం ఆయనపై తరచు అర్జీలు పెట్టి బదలీ చేయించింది. ఈశ్వర రెడ్డి స్థానంలో ప్యాథాలజిస్టు డాక్టర్ సుధాకర్‌ను ఇన్‌ఛార్జిగా నియమించారు. ఈయనకు నిమ్మ సాగుకు సంబంధించిన అవగాహన లేకపోవడంతో ఎక్కడి పనులు అక్కడ స్తంభించి పోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు సరైన యాజమాన్య పద్ధతులు పాటించక పోవడంతో 30 ఎకరాలలో చక్కగా ప్రయోగాల నిమిత్తం పెంచబడుతున్న నిమ్మ చెట్లు తెగుళ్లవల్ల పూర్తిగా దెబ్బతిని పోయాయి. అంతేగాక 35 వేల నారు మొక్కలకు గజ్జి తెగులు సోకి ఎందుకూ పనికి రాకుండా పోయాయి. ఇన్‌ఛార్జి అధికారి ప్రతిరోజూ తిరుపతి నుంచి వచ్చి పోవడం కూడా సమస్యగా వుంది. ఆలనా, పాలనా చూసే నాథుడు లేక పోవడం వల్ల పరిశోధనా కేంద్రం అడవిలా మారి వుంది. జిల్లాకు రాకరాక వచ్చిన ఒక పరిశోధనా కేంద్రాన్ని స్థానిక రాజకీయ నాయకుల బెడద నుంచి కాపాడు కోవాల్సిన అవసరం నిమ్మ రైతు లందరి పైనా వుంది.

## గురుకుల ప్రవేశ పరీక్ష మార్చి5న

ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలల్లో 5 వ తరగతిలో ప్రవేశ పరీక్షను మార్చి 5 తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి. భీమన్న చెప్పారు. నాలుగో తరగతి ప్రాతి పదికగా పరీక్ష జరుగుతుందని, ఆసక్తి గల విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తి వివరాలను మండల విద్యా శాఖాధికారుల నుండి పొందవచ్చున్నారు.

# అల్లూరు ఆర్టీసీ అగచాట్లు!

ఆర్టీసీ బస్సులతో అల్లూరు వాసులు పడరాని పాట్లు పడుతున్నారు. చాలినన్ని బస్సుల్లేక, వున్నవి సమయానికి రాక పోవడంతో ప్రజలు పడే అవస్థ అంతింత కాదు. ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా వుండే వుదయం, సాయంత్రం పూట సక్రమంగా బస్సులు నడవవు. ఈ సమయాల్లో ప్రైవేట్ బస్సులు ఆర్టీసీ ఆదాయానికి గండి కొడుతున్నా పట్టించుకొనే అధికారి లేడు. ప్రైవేట్ బస్సులు నడిచే రోజుల్లో 30 బస్సులు రూటు మీద తిరుగు తుండేవి. ప్రస్తుతం వీటి స్థానంలో 16 ఆర్టీసి బస్సులే నడుస్తున్నాయి. అప్పటికి ఇప్పటికి జనాభా పెరిగినా బస్సులు పెంచాలన్న ఆలోచన అధికారులకు రానే రాలేదు. ఇంతకు ముందు గుడ్లూరు, గొల్లకందుకూరు, మాచవరం, రామాయపట్నం, జలదంకిలకు బస్సులు నడిచేవి. ప్రస్తుతం ఈ సర్వీసుల్లో ఏ ఒక్కటీ నడవడం లేదు. కోవూరు టౌన్ మీదుగా నడుస్తుండిన గ్రామణి బస్సును కూడా ఇటీవల రద్దు చేసేశారు. సాయంత్రం 6.30 ప్రాంతం నుండి 8 గంటల వరకు నెల్లూరు నుండి అల్లూరుకు వెళ్లను బస్సు దొరకదు. అదే విధంగా ఉదయం 8 నుండి 9 గంటల వరకు అల్లూరులో ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. కావలి డిపో నుండి నడిచే బస్సులకు సత్తలకు తేడా వుండదు. ట్రిప్పులకు మధ్య గంటకు పైగా గ్యాప్; ప్రతి రోజూ ఏదో ఒక సర్వీస్ రద్దయి పోతుంటుంది. కంట్రోలర్ ఎక్కడ వుంటాడో తెలియదు, అంతా దైవాధీనం సర్వీస్ అయింది. పూర్వాశ్రమంలో నాయకులకు ఆర్టీసీ బస్సుల పని తీరును సరిదిద్దమని చెప్పి చెప్పి ప్రజలు అలసిపోయారు తప్ప ఫలితమే కనపడ లేదు. కొత్త ఎమ్మెల్యే జక్కా వెంకయ్య గారైనా ఈ విషయంలో శ్రద్ధ తీసుకొంటే అల్లూరీయులు సంతోషిస్తారు.

## పాపిరెడ్డి సరసన జక్కా వెంకయ్య

ఒకసారి గెల్చిన ఎమ్మెల్యేను మరోసారి ఓడించడం అల్లూరు ఓటర్లు రివాజుగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం బెజవాడ పాపిరెడ్డి, జక్కా వెంకయ్యలకు మాత్రం ఈ విషయంలో సడలింపు వుంది. అయితే వరుసగా జరిగిన ఎన్నికల్లో ఈ నాయకులకు ఆ విజయం లభించలేదు. పాపిరెడ్డి ఒకసారి ఇండిపెండెంట్‌గా గెలిచి కొంతకాలం గ్యాప్ తర్వాత మళ్లీ తెలుగుదేశం ఎమ్మెల్యే అయ్యారు. సిపిఎం పార్టీ తరపునే నాలుగు సార్లు పోటీచేసిన జక్కా వెంకయ్యను మాత్రం ఈసారి జరిగిన ఎన్నికల్లో రెండోసారి తమ ఎమ్మెల్యేగా ఎన్నుకొని అల్లూరు ఓటర్లు పాపిరెడ్డి సరసన

గంప 7 పేజీలో

సరిక్రొత్త రుచులలో తయారు చేయబడుచున్న
విజయతీపివక్క పొడి - స్పెషల్‌వక్క పొడి
రుచి చూడండి! మళ్ళీ మళ్ళీ అదే కావాలంటారు.
విజయ వక్క పొడి
ట్రంకు రోడ్డు, నెల్లూరు, ఫోన్: 23372

# ఓటమి ప్రజా సేవకు ఆటంకం కాబోదు!



రావూరు నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి, ఓటు కోసం వచ్చిన నన్ను
ఎంతో ఆప్యాయతతో, అభిమానంతో ఆదరించి, అనురక్తి చూపిన పల్లె ప్రజానీకానికి,
నా గెలుపు కోసం రాత్రి, పగలు తేడా లేకుండా శ్రమించిన కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ నాయకులకు;
ఆనం కుటుంబం అంటే తమ స్వంత కుటుంబంగా
భావించి, అనురక్తి చూపించే అసంఖ్యాక హితైషులకు
ఇంకెన్ని రూపాలలోనో నాకు సహకరించిన ఇంకెందరో మహానుభావులకు

## నా వినయపూర్వక వందనాలు!

ఓటమి ప్రజాసేవకు ఆటంకం కాదు;
ప్రజలతో కలసి వుండడానికి, ప్రజల కోసం పని చేయడానికి పదవులుండనవసరం లేదు.
అభ్యర్థిగా ఓడినా, సేవకుడిగా రావూరు పల్లెలతో, ప్రజలతో కలసి మెలసి వుంటానని, కష్ట సుఖాలు పంచుకొంటానని సవినయంగా మనవి చేస్తున్నాను

- ఆనం రామనారాయణరెడ్డి

# నెల్లూరు రాజకీయాలు

విశ్లేషకుడు

## జనార్దన రెడ్డి

మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి పై వారంలో జిల్లాలో పర్యటిస్తారు. ప్రధాని పిలుపు పై ఒకటి రెండు రోజులలో ఢిల్లీ వెళ్తున్న ఆయన, అక్కడ నుంచి తిరిగి రాగానే రెండు రోజులు వెంకటగిరిలో, ఒక రోజు నెల్లూరు, ఒక రోజు గూడూరులో పర్యటిస్తారు. ఓటమి భారంతో నీరసపడి వున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఉత్సాహ పరచడమే ఆయన పర్యటనోద్దేశ్యం.

## మంత్రులెవరు?

ఈ వార్త వ్రాసే సమయానికి మంత్రిత్వాల నిర్ణయం జరగలేదు. ఈ రోజు (16 తేది) ఉదయం ప్రమాణ స్వీకారం అన్నారు కాని, మళ్లీ అది సాయంత్రానికి వాయిదా పడిందట.

లక్ష్మీపార్వతి గారు, కోవూరు ఎమ్మెల్యే శ్రీ నల్లపరెడ్డి ప్రసన్న కుమార రెడ్డికి ప్రసన్నురాలైనారని నెల్లూరులో వదంతి. శ్రీమతి శ్రీలక్ష్మమ్మ ఒత్తిడి మీద ఆమె ఆ మేరకు హామీ ఇచ్చారట. తన పెద్ద తండ్రి, ఎన్టిని కూడా తనకనుకూలంగా ఒప్పించు కోవడంలో ప్రసన్న సఫలీకృతుడైనాడని చెప్తున్నారు.

అయితే రమేష్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి లిద్దరూ తమ ప్రయత్నాలు మానలేదు. ఈ పత్రిక పాఠకుల కందేలోగా జిల్లా మంత్రి ఎవరో తెలిపోతుంది.

ఈ మంత్రిత్వ ఆరాటంలో తెలుగు ఎమ్మెల్యే లందరూ హైదరాబాదులోనే తిష్ట వేసేసారు. ఓటేసిన వారికి ముఖం కూడా చూపించ లేదింకా!

## మునిసిపల్ ఎన్నికలకు అధికారులు రెడీ!

పంచాయితీ, మునిసిపల్ ఎన్నికలకు అధికారులు రెడీ అవుతున్నారు. మునిసిపాలిటీలో కొత్త ఓటర్లు చేరడానికి 25 తేది వరకు గడువు ఇచ్చారు. మునిసిపల్ ఆఫీసులకు వెళ్లి 1.7.94 తేదికి 18 సంవత్సరాల వయస్సు నిండిన వారెవరైనా ఓటరుగా నమోదు చేయించుకోవచ్చు. అభ్యంతరాలు పరిష్కరించి 31 తేది కల్లా కొత్త ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు.

నెల్లూరుకు సంబంధించి మునిసిపల్ కమీషనర్ కెప్టెన్ కె.వి. రెడ్డి గారు వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల కేటాయింపు తదితరుల పనులను పూర్తి చేస్తున్నారు. టౌన్‌లోని 44 వార్డులలో హరిజనులకు నాలుగు, గిరిజనులకు రెండు, వెనుకబడిన తరగతుల వారికి పదిహేను (బిసి - ఎ - 4, బి.సి. - బి - 6, బిసి- సి. - 1, బి.సి.-డి - 4) వార్డులు రిజర్వు అవుతాయి. వీటిలో మళ్లీ 15 వార్డులు మహిళలకు రిజర్వు చేస్తున్నారు. (ఎస్సి - 1, ఎస్టి - 1, బిసి - 4, ఒసి - 9). అంటే నికరంగా, సాధారణ పురుష అభ్యర్థులకు మిగిలే నియోజక వర్గాలు కేవలం 20 అన్నమాట. ఏ ఏ వార్డు ఎవరెవరికి రిజర్వుడు అన్న వివరం వారం లోపల తెలిపోతుంది.

ఎన్నికలు జరుగుతాయో లేక ఏప్రెల్‌కు వాయిదా పడతాయో అన్న సందేహం వున్నప్పటికీ, ఫిబ్రవరిలో ఎన్నికలు పెట్టినా జరిపిం చేయడానికి సిద్ధంగా వున్నట్లు కెప్టెన్ కె.వి. రెడ్డి గారు తెలియ జేస్తున్నారు.

## నెల్లూరు ఎఎస్‌పికి ఎన్టీఆర్ సేవ

నెల్లూరు అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి.వి. గోపాలకృష్ణ ముఖ్యమంత్రి సెక్యూరిటీ చీఫ్‌గా నియమితులైనారు. ఆయన శ్రీకాకుళం జిల్లా వాసి. జగిత్యాల డిఎస్‌పిగా వుండి, ప్రమోషన్ పై నెల్లూరుకు వచ్చారు. వివాద రహితుడు, సౌమ్యుడు.

## కలెక్టర్

కలెక్టర్ శ్రీ ఎం. సాంబశివ రావు 18 తేది నుంచి విదేశీ యాత్రకు వెళ్తున్నారు. తిరిగి జనవరి మూడవ వారంలో వస్తారు.

ఎన్నికల నిర్వహణలో నిద్రాహారాలు మాని పని చేసిన అలసట తీర్చుకొని రావడానికి ఈ పర్యటన వుపకరిస్తుందేమో! ఆయన పరోక్షంలో జాయింట్ కలెక్టర్ శ్రీ సతీష్ చంద్ర ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తారు.

## పోలీసు బదలీలు

నెల్లూరు జిల్లాలోని పలువురు పోలీసు అధికార్లకు బదలీలు తప్పేట్లు లేదు. మాగుంట కుటుంబంతో అత్యంత సన్నిహితంగా మెలగి, వారి కనుసన్నలలో మెలగారన్న ఆరోపణ కొందరు అధికార్ల పై వుంది. మారిన రాజకీయ పరిస్థితులలో వీరందరినీ తరలించే అవకాశ ముందని చెప్తున్నారు.

## పెద్దాస్పత్రి బదలీ

నెల్లూరు పెద్దాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధాకృష్ణ మూర్తిని టిబి ఆస్పత్రికి బదలీ చేశారు. ఒంగోలు నుంచి శ్రీ రెడ్డప్పను ఇక్కడ నియమించారు.

## రామనారాయణ రెడ్డి


మాజీ మంత్రి., రాపూరు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి 15 తేది నుంచి నియోజక వర్గంలో పర్యటిస్తున్నారు. ఓటమి షాక్ నుంచి అందరి కంటె ముందు తేరుకొని, గ్రామాలలో పర్యటనకు బయల్దేరారు రామనారాయణ రెడ్డి.

## రాజీనామాలు

కాంగ్రెస్ ఓటమితో పలువురు కార్పొరేషన్ ఛైర్మన్లు తమ పదవులకు రాజీనామాలు చేస్తున్నారు. హౌసింగ్

తరువాయి 7 పేజిలో

ప్రజలకు సేవ చేయడమే పదవికి పరమార్థం-
పదవి లేకున్నా ప్రజా సాన్నిహిత్యం కాంగ్రెస్ దృక్పథం!



శాసనసభ ఎన్నికలలో నెల్లూరు జిల్లాలోని పదకొండు నియోజక వర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులను అభిమానించి ఓటు చేసిన వారందరికీ నా

మనఃపూర్వక కృతజ్ఞతలు

వెంకటగిరి నియోజకవర్గంలో నన్ను ప్రత్యేకంగా ఆదరించి, అనురక్తి చూపిన ఓటర్లకు, నా గెలుపు కోసం విశ్రమించకుండా శ్రమించిన గ్రామ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రచార సమయంలో అన్ని విధాలా సహకరించిన ఎందరెందరో హితైషులు, స్నేహితులు...

అందరికీ వందనాలు!

పదవుల పరమార్థం ప్రజాసేవ; పదవులు లేకున్నా ప్రజలతో కలసి మెలసి వుండడం కాంగ్రెస్ దృక్పథం; ఎన్నికలలో విజయం సాధించలేక పోయినా నెల్లూరు జిల్లా ప్రజలతో, వెంకటగిరి గ్రామాలతో నా సాన్నిహిత్యం యథాప్రకారం కొనసాగుతుందని, ఎప్పటి వలె అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకొంటానని సవినయంగా మనవి చేస్తున్నాను.

ప్రవహించే జీవనది కాంగ్రెస్ పార్టీ

కాంగ్రెస్ పార్టీ అజరామరంగా ప్రవహించే జీవనది వంటిది. ఉరకలెత్తి ప్రవహించే నదిలోనే ఒడిదుడుకులుంటాయి. ఎన్ని ఆటంకాలెదురైనా ఆ ప్రవాహం ఆగదు. గెల్చినా, ఓడినా కాంగ్రెస్ చేసే సేవా కార్యక్రమాలకు అవరోధాలెదురు కావు. కాంగ్రెస్ అభ్యర్థులకు ఎంత మంది ఓటు చేశారనేది చర్చనీయాంశం కాదు. ఎందరు తమ హృదయాలలో స్థానం కల్పించి, ఆదరణ చూపారన్నదే పరిగణనాంశం. ఓటమికి క్రుంగి పోకుండా, గెలుపుకు పొంగి పోకుండా ప్రతి కాంగ్రెస్ వాదీ ఎల్లప్పుడూ ప్రజా సేవలో నిమగ్నులై వుంటారని హామీ ఇస్తున్నాను.

- నేదురుమల్లి జనార్దనరెడ్డి, మాజీముఖ్యమంత్రి

డాక్యుమెంట్లు పోయినవి

నెల్లూరు టవున్ పద్మావతి సెంటరుకు మరుపూరు నుండి యిల్లు మార్చేటప్పుడు మరుపూరులో వుండు పొలం తాలూకు సర్వేనంబరు 547/1, 547/2 తాలూకు 4.16 సెంట్లు గల డాక్యుమెంట్లు పోయినవి. దొరికినవారు తెచ్చి యిచ్చిన తగిన బహుమానం ఇవ్వబడును.

Y.హరిశ్చంద్రారెడ్డి
నేతాజీ నగర్, 2nd రోడ్
నెల్లూరు - 4

బలాది లేహ్యం

నరముల బలహీనత, గుండె దడ, ఆయాసము, బ్లడ్ ప్రెషరు మొదలగు వ్యాధులపై పనిచేయును. శీఘ్రశక్తి, రక్తపుష్టి, బలము ఉత్సాహమును కలిగించును. 200 గ్రాముల సీసా రూ.40/- మా వద్ద ప్రశస్త ఆయుర్వేద ఔషధములు లభించును.

జనార్దన ఆయుర్వేద ఫార్మసి
4/607, ఉస్మానసాహెబ్‌పేట,
నెల్లూరు -524 002.



హైరీనర్స్ పెళ్లి చిత్రంలో సుమన్, మహేశ్వరి.

# చిరంజీవి సినిమాలో పాటకు 45 లక్షల ఖర్చు!

'ఘరానా మొగుడు' చిత్రం భారీ సక్సెస్ తరువాత చిరంజీవికి హిట్ సినిమాయే కరువయ్యింది. ఇది దృష్టిలో పెట్టుకొని ఘరానా మొగుడు నిర్మాత కె. దేవీ ప్రసాద్ తాజాగా ఇవివి సత్యనారాయణ దర్శకత్వంలో తాను తీసే చిత్రంతో మళ్లీ చిరంజీవికి 'బ్రేక్' ఇవ్వాలని తలపోస్తున్నారు. అందువల్లే ఆయన తీసే చిత్రంలో పాటల కోసం వేసిన భారీసెట్లకు 45 లక్షలు వెచ్చించినట్లు చెప్పారు. పెట్టిన ఖర్చు తెరమీద కనపడి ప్రేక్షకులు తన్మయు లవుతారు. అంతకన్నా కావల్సిందే ముంటుంది అంటున్నాడీ నిర్మాత. ఈ చిత్రంలో అత్తగారు పాత్రధారిణి లక్ష్మి ఇంటి సెట్‌కు 15 లక్షలు ఖర్చు పెట్టారు. సెట్లకే ఇంతింత ఖర్చు పెడుతుంటే చిత్రంలో నటీనటుల పారితోషికాలకు ఆ మొత్తం కలుపుకుంటే కోట్లు దాటక చస్తుందా? ఎంత భారీ హిట్ కాకుంటే ఖర్చు పెట్టిందంతా వచ్చి నిర్మాత, బయ్యర్లు బయట పడతారు?

## పంచముఖి రాగం కనిపెట్టిన ఇళయరాజా

దక్షిణ భారత చలనచిత్ర సంగీత ప్రపంచంలో ఎవరూ సాధించని. ఎన్నో నూతన రికార్డులను ఇళయరాజా నెలకొల్పారు. అందువల్ల భారత చిత్ర పరిశ్రమలో ఎవరూ

**మద్రాసు సినిమా వార్తలు**

సాధించలేని 'మాస్ట్రో' బిరుదు కూడా పొందాడాయన. సంగీత ప్రపంచంలో ఉవ్వెత్తున ఎగసిన కెరటమైన ఇళయరాజా మరో రికార్డు కూడా తన స్వంతం చేసుకొన్నారు. క్లాసికల్ సంగీతంలో నూతన రాగాన్ని కనుగొని తన ప్రత్యేకత చాటుకొన్నారు. ఈ రాగానికి 'పంచముఖి' అని పేరు పెట్టారు. ఎంతో వైవిధ్యంగా వుండే ఈ పంచముఖి రాగాన్ని డిసెంబర్ 9 తేదీ మద్రాస్‌లోని నారద గానసభలో ప్రేక్షకులకు వినిపించి తన్మయులను చేశారాయన.

## మణిరత్నం 'బొంబాయి' విడుదలెప్పుడు?

రోకింగ్‌లో అనితర సాధ్యుడని పించుకొన్న దర్శకుడు మణిరత్నం చిత్రం కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తుంటారు. ప్రేక్షకులు అబ్బుర పడేలా చిత్రాలు తీసి హిట్ జాబితా పెంచుకొంటూ పోతుంటారు మణిరత్నం. బొంబాయిలో జరిగిన మత కలహాలు, ప్రేలుళ్ల నేపథ్యంతో ఆయన తీస్తున్న 'బొంబాయి' చిత్రం వార్తల్లో కెక్కింది. తమిళ, హిందీ, తెలుగు భాషలలో తీసిన ఈ చిత్రానికి, రాజీవ్‌గాంధీ హత్యోదంతంపై తీసిన 'కుట్ర పత్రికై' లాగా సెన్సార్ అనుమతించ దన్న వార్తలు ప్రచారంలో వున్నాయి. అదీగాక ఈ చిత్రంలో ఒక పాత్ర శివసేన అధిపతి బాలథాకరేను పోలి వుండడం వల్ల ఒకవేళ చిత్రం విడుదలైనా బొంబాయి థియేటర్లలో ప్రదర్శింపబడ దంటున్నారు. బొంబాయిలో అల్లర్ల సందర్భంగా చిన్నా భిన్నమైన ఒక హిందూ కుటుంబాన్ని ఒక ముస్లిం కుటుంబం ఎలా ఆదుకున్నదనే కథాంశంతో చిత్రం సాగుతుంది. 'రోజా' ఫేమ్ అరవింద స్వామి, హిందీ నటి మనీషా కోయిరాల ప్రధాన పాత్రధారులు. ఎ.ఆర్. రెహమాన్ సంగీతం కూరుస్తున్నారు. విడుదల ఆలస్యమయ్యే కొలది 'బొంబాయి' చిత్రం పట్ల ఆసక్తి పెరుగుతోంది.

## సినిమాల్లో కపిల్?

ప్రపంచ క్రికెట్‌లో పేరు

కొరవ 11 పేజీలో

# టాప్‌గా వుంది: టాప్‌హీరో!

**చిత్రసమీక్ష**

**గ్రిద్దలూరు గోపాలరావు**

సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి సృష్టించిన 'టాప్ హీరో' చిత్రం చాలా హైలెట్లతో టాప్‌గా వుంది. సృష్టించిన అని ఎందుకు అనవలసి వచ్చిందంటే, ఈ చిత్రానికి సంబంధించిన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, సంగీతం వంటివి జాగ్రత్తగా అమర్చిపలు రకాలుగా కృష్ణారెడ్డి ఈ చిత్రానికి ప్రాణం పోసాడు కనుక.

ఈనాడు చిత్రాలకు ప్రాణం డాన్సులు, ఫైటింగులే కదా! హీరో బాలకృష్ణ డ్యాన్సుల్లో వేసిన స్టెప్పు టాప్‌గా వున్నాయి. ముఖ్యంగా "ఒక్కసారి ఒక్కసారి వద్దకొస్తా, వద్దకొచ్చి ముద్దులిచ్చి ఉద్ధరిస్తా" - అనే పాటలో హీరోయిన్ సౌందర్య సరసన హీరో బాలకృష్ణ చేసిన డ్యాన్సు చూస్తుంటే ఎన్‌టి రామారావు పాతికేళ్ల వయసుకు దిగివచ్చి డాన్సు చేస్తున్నాడా అన్న స్టయిల్ టాప్ లెవెల్లో కనిపించింది. అలాంటి భ్రమ కలిగించేందుకు ఒక థ్రిల్‌గా రూపొందించిన ఈ డాన్సు దృశ్యం దర్శకుని అందమైన ఊహను చాలా టాప్‌లో నిలిపింది. అలాగే "గువ్వ నీ ఇంటిచుట్టు తిరుగుతుంటె ఎంత బెట్టు" అనే పాట తాలూకు డాన్సు దృశ్య రూపంలో బాలకృష్ణ, సౌందర్యల తోపాటు ఒక విశాల మైదానంలో దాదాపు వందమంది ఆడ డాన్సర్లు, వందమంది మగ డాన్సర్లు రంగు రంగుల దుస్తుల్లో పాల్గొని అందంగా, ఆనందంగా కదులుతూ, మెదలుతూ వుంటే, వివిధ రంగులతో నిండిన పూలతోట ఊయలగా ఊగుతూ వుందా అన్న భ్రాంతిని కలిగిస్తుంది. ఈ దృశ్యం రమణీయమై టాప్‌గా వుంది. సౌందర్య హంగు, పొంగు ప్రేక్షకుల మనసులను కొల్లగొట్టాయి.

ఇక బాలకృష్ణ హీరోగా చేసిన ఫైట్సు ముఖ్యంగా హెలికాప్టర్ నుంచి చేసిన ఫైట్సు, వాటర్ ఫాల్స్ ఫైట్సు మంచి ఊపుతో టాప్ లెవెల్లో వున్నాయి. బాలకృష్ణ డాన్సుల్లోనూ, ఫైట్సులోనూ, ధరించిన కాస్ట్యూమ్స్ ఆకర్షణీయంగా టాప్‌లో వున్నాయి. వైవిధ్యంతో కూడిన అతని నటన టాప్‌లో వుంది.

ఈ తరం హీరోల్లో, పౌరాణిక, జానపద, సాంఘిక హీరోగా టాప్‌గా చెలామణి అవుతున్న హీరో ఒక్క బాలకృష్ణగానే కనపడు తున్నాడు. ఈ చిత్రంలో నాలుగైదు విభిన్నమైన గెటప్సులో బాలకృష్ణ హైలెట్‌గా వున్నాడు.

దివాకర్‌బాబు మాటలు, సీతారామ శాస్త్రి, భువన చంద్ర, జొన్నవిత్తుల వ్రాసిన పాటలు, దర్శకుడు కృష్ణారెడ్డి సంగీతం టాప్‌లో వున్నాయి. ఈ చిత్రంలోని అన్ని పాటల దృశ్యాలను రమణీయంగా రూపొందించిన శరత్ కెమెరా కూడా టాప్‌గానే వుంది. నటీనటుల నటనా అంతే.

అనగనగా ఒక కోటీశ్వరుడు. అతను అమాయక శిఖామణి. ఆయన భార్య (హిందీ నటి రోహిణీ హట్టంగడి) చురుకైన ఆవిడ. ఆమె భర్త అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని ఆమె అన్న (కోట) వారి ఆస్తిని స్వాహా చెయ్యాలని పన్నాగం పన్నుతాడు. అన్నగారి పన్నాగాన్ని వమ్ము చేసేందుకు ఒక యువకుణ్ణి (బాలకృష్ణ) తన కొడుగ్గా చేరదీస్తుంది ఆమె. ఆ ఇంట్లో అతను హీరో అవుతాడు. ఆస్తి కాజేయాలనుకున్న దుర్మార్గుల ఎత్తులను టాప్ లెవెల్లో చిత్తు చేస్తాడు. అంతేగాక, పిల్లల్ని

కొరవ 11 పేజీలో




మయూరి
వెజ్&నాన్‌వెజ్ ఎ/సి రెస్టారెంట్
అఖిలాంధ్రుల
అభిరుచులతో అభిమానంతో
వెంకటరమణ విలాస్
పద్మావతి ఫాస్ట్ ఫుడ్స్
సుమధుర యాత్రలో మరో సారి
మీ ఆశీస్సు
కావాలి "మయూరి"కి ఉషస్సు
మీ
"మయూరి" సుబ్బారావు
భోజనం, చైనీస్, ఇండియన్, తంధూరి, మొగలాయి,
చెట్టినాడు, ఆంధ్ర రుచులు మరియు స్వీట్స్ & ఐస్‌క్రీమ్స్
FOR ANY PARTY ORDER WE ARE READY AT YOUR DOOR
వెంకటరమణ విలాస్ వారి అనుబంధ సంస్థ
పొగతోట, నెలూరు-1. Ph: 29601.



1892 - 1994

# నిర్యాణం

శతాధిక వృద్ధురాలు - మా ఆరాధ్యదైవం

## జక్కా శంకరమ్మగారు

(స్వర్గీయ జక్కా కోదండరామిరెడ్డి గారి భార్య - మక్తాపురం)

**11-12-1994** తేది ఆదివారం దైవ సన్నిధి చేరింది.

ఆమెకు శ్రద్ధాంజలి ఘటిస్తూ

### ఉత్తరక్రియలు

21-12-1994 తేది బుధవారం - శిలా ప్రతిష్ఠ

**22-12-1994** తేది గురువారం - శిలోద్వాసన

మక్తాపురం గ్రామంలోని మా స్వగృహమున జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము.

**కుమారులు - కోడళ్ళు**

జక్కా వెంకటరమణారెడ్డి - హనుమాయమ్మ

వెంకురెడ్డి - సుజనమ్మ

గోపాల్‌రెడ్డి - సులోచనమ్మ

రామచంద్రారెడ్డి

**కుమార్తెలు - అల్లుళ్ళు**

నెల్లూరు సుదర్శనమ్మ

చింతలపల్లి రాజేశ్వరమ్మ - సుబ్బారెడ్డికేతిరెడ్డి

సరోజనమ్మ - వెంకారెడ్డి

**మనుమలు - మనుమరాళ్ళు**

జక్కా నారసింహారెడ్డి - సౌజన్య; సుబ్బారెడ్డి - శైల;
శ్రీధర్‌రెడ్డి - రాధ; జనార్ధనరెడ్డి - ఉష;
నెల్లూరు వేమారెడ్డి - శ్యామల;
కేతిరెడ్డి మల్లికార్జునరెడ్డి - సీత;
చింతలపల్లి వెంకురెడ్డి - సుగుణ; విజయ - కృష్ణారెడ్డి;
సుప్రజ - మధు; శోభ - ప్రసాద్; అరుణ - శ్రీనివాస్;
భవాని - సుకుమార్; ఇందిర - శేషారెడ్డి.

---



# ఉత్తరక్రియలు

మా అభివృద్ధికి కారకులు

## మల్లు నరసారెడ్డిగారు

**7-12-1994** తేది బుధవారం రాత్రి స్వర్గస్థులైనారు.

వారి పవిత్ర ఆత్మకు చిరశాంతిని కలుగు జేయమని

భగవంతుని ప్రార్థిస్తున్నాము.

### ఉత్తరక్రియలు

**21-12-1994** తేది బుధవారం రాత్రి - శిలాప్రతిష్ఠ

**22-12-1994** తేది గురువారం - ఎత్తురేవు, బ్రాహ్మణ బియ్యాలు

గూడూరు మండలం తిప్పవరప్పాడు గ్రామంలో మా స్వగృహమున జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము.

**కుమారుడు - కోడలు**

మల్లు విజయకుమార్ రెడ్డి - సువర్ణ

**సోదరులు - మరదళ్లు**

మల్లు రామిరెడ్డి - అమరమ్మ

కొళ్ళపూడి శంకరరెడ్డి - సరసమ్మ

**కుమార్తెలు - అల్లుడు**

పెడిచర్ల చంద్రసేనమ్మ - నరసారెడ్డి

అన్నంరెడ్డి సుదర్శనమ్మ

**సోదరుని కుమారులు - కోడలు**

మల్లు రాధా[illegible]

కొల్లాపూడి [illegible]

**సోదరుని కుమార్తెలు - అల్లుళ్ళు**

దేవళ్లసుజనమ్మ-దేవళ్ళ కరుణాకరరెడ్డి

కాకాని సుమతి - రమేష్‌రెడ్డి

రామిరెడ్డివరలక్ష్మి - మాధవరెడ్డి

**మనుమలు - మనుమరాండ్రు**

మల్లు బలరామిరెడ్డి, అన్నంరెడ్డి పురంధరరెడ్డి, పెడిచర్ల నీలిమ,
దేవళ్ల శాలిని, దేవళ్ళ వైష్ణవి, కాకాని వన్య.

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,